మిర్యాలగూడలో 83.18 శాతం పోలింగ్

- కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- పటిష్ట బందోబస్తుతో ప్రశాంతంగా ఓటింగ్

మిర్యాలగూడ, నవంబర్ 30 : మిర్యాలగూడ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ మందకొడిగా సాగింది. 9 గంటలకు 6.6 శాతం, 11 గంటలకు 21.06శాతం నమోదవగా, ఒంటి గంటకు 39.21, 3 గంటలకు 59.12, 4 గంటలకు 65.1, 5 గంటలకు 77.52 శాతంగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల తర్వాత కూడా కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు బారులు దీరి ఉండగా వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. నియోజకవర్గంలో మొత్తం 2,31,391 ఓటర్లు ఉండగా 83.18 శాతం పోలింగ్ నమోదైంది. పట్టణంలోని బంగారుగడ్డలోగల మాడిసన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో సుమారు 30 నిమిశాలపాటు ఈవీఎంలు మొరాయించగా అప్రమత్తమైన అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీ డౌహిల్ స్కూల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మినా ఇంజినీరింగ్ కళాశాలలో ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి హౌసింగ్ బోర్డు కాలనీలోని చైతన్యస్కూల్ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి సాధినేని శ్రీనివాస్‌రావు హౌసింగ్‌బోర్డు కాలనీలోని 44వ వార్డులో ఓటు వేశారు.

రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

మిర్యాలగూడ రూరల్ : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ముమ్మరంగా, సజావుగా సాగింది. ఉదయం ఏడు గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు దీరారు. ఇతర ప్రాంతాల్లో నివసించే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనేందుకు సొంత వాహనాలపై స్వగ్రామం చేరుకొన్నారు. యువత, మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపారు. సాయంత్రం 5 గంటల వరకు క్యూలో నిల్చున్నారు.

దామరచర్లలో యువత కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ స్టేషన్

దామరచర్ల మండలంలో..

దామరచర్ల : మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అన్ని పోలింగ్ కేంద్రాలల్లో ఓటర్లు ఉదయం ఏడు గంటల నుంచే బారులు దీరారు. మధ్యాహ్నం తరువాత పోలింగ్ కేంద్రాలకు జనం భారీగా తరలివచ్చారు. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన వారికి అధికారులు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. దాంతో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. వికలాంగులు, వృద్ధులు, చిన్నపిల్లల తల్లులు ఓటు వేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యువత, మహిళలు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, చైతన్యలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళనీ తెలుసుకున్నారు. వృద్ధులు, వికలాంగులను వీల్‌చైర్లల్లో పోలింగ్ కేంద్రాలకు తీసుకొచ్చారు. వాడపల్లి ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓటుహక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ దంపతులు

మిర్యాలగూడ రూరల్ : యాద్గార్‌పల్లిలో ఓటు వేసేందుకు బారులు దీరిన మహిళా ఓటర్లు

దామరచర్లలో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిల్చున్న ఓటర్లు

ఎమ్మెల్యే భాస్కర్‌రావు విజయం ఖాయం

వేములపల్లి, నవంబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా నల్లమోతు భాస్కర్ రావు విజయం ఖాయమని, రాష్ట్రంలో కూడా సీఎంగా కేసీఆర్ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని మండలంలోని శెట్టిపాలెం సర్పంచ్ మజ్జిగపు పద్మ అన్నారు. గురువారం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. శెట్టిపాలెం గ్రామం నుంచి ప్రజలు అత్యధిక ఓట్లు వేశారని, దాంతో మండలం వ్యాప్తంగా భాస్కర్‌రావుకు అత్యధిక మెజారిటీ వస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు రేగూరి రాము, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కట్టా మల్లేశ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాట్లాడుతున్న శెట్టిపాలెం సర్పంచ్ పద్మ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజుర్‌నగర్ : 9182777638

వేములపల్లి : సల్కునూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

మాడ్గులపల్లి : పోలింగ్ కేంద్రం వద్ద కార్యకర్తలతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి

దామరచర్ల : మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతులు

మిర్యాలగూడ : మినా ఇంజినీరింగ్ కళాశాలలో బారులు దీరిన ఓటర్లు

మిర్యాలగూడ రూరల్ : రుద్రారంలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో బారులు దీరిన ఓటర్లు

మాడ్గులపల్లి : గండ్రవానిగూడెం పోలింగ్ కేంద్రంలోకి వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది

మిర్యాలగూడ టౌన్: గాంధీపార్క్ పాఠశాలలో బారులు దీరిన ఓటర్లు

దామరచర్ల : పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రం

మాడ్గులపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు దీరిన ఓటర్లు